


నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

గురువారం 19, అక్టోబర్ 2023 | పేజీలు: 04


## గ్రామాల్లో అడుగడుగునా బీఆర్ఎస్‌కు

# బ్రహ్మరథం

### అభివృద్ధి చేసే బీఆర్ఎస్ కావాలా.. మోసాల కాంగ్రెస్ కావాలా?

- టికెట్లను అమ్ముకుంటున్న రేటెంత రెడ్డి
- వంగూరులో ఎమ్మెల్యే గువ్వల విస్తృత ప్రచారం

ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్ అక్టోబర్ 18:



అచ్చంపేట నియోజకవర్గంలోని అడుగడుగునా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ప్రజలు అశేష బ్రహ్మరథం పలుకుతూ ఘన స్వాగతం తెలుపుతున్నారు. బుధవారం వంగూరు మండల మండలంలోని కోనాపూర్ తండా, జాజాల తండా, జాజాల గ్రామాలలో ఎమ్మెల్యే గువ్వల బాలరాజు విస్తృత ప్రచారం కొనసాగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలరాజ్ మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ రేటెంత రెడ్డి తమ ఇష్టానుసారంగా టికెట్లను అమ్ముకుంటున్నారని ఎమ్మెల్యే విమర్శించారు. బిఆర్ఎస్ చేపట్టిన మేనిఫెస్టో ద్వారా మిగతా 2లో..



## డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

# బాటలోనే మేమంతా..

- గుంపెనపల్లిలో బీఆర్ఎస్ నేతలు భారీగా కాంగ్రెస్‌లో చేరిక
- అచ్చంపేటలో కొనసాగుతున్న కాంగ్రెస్ హవా..

ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్ అక్టోబర్ 18:

అచ్చంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి రోజురోజుకు ప్రజాదారణ పెరుగుతూ స్వయంగా నియోజకవర్గ అసెంబ్లీ ఇన్చార్జి డాక్టర్ చిక్కుడు వంశీ కృష్ణ సమక్షంలో కాంగ్రెస్లో ప్రజలు వందలాదిగా చేరుతున్నారు. బుధవారం అచ్చంపేట మండలం గుంపన్ పల్లి గ్రామానికి చెందిన 100మంది బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామా చేసి డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగింది. ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీల స్కీములు అమలు చేస్తామన్నారు. కాంగ్రెస్ గ్యారంటీ కార్డు మిగతా 2లో..



## ఎలక్షన్ కమిషన్ ఆదేశాలను

# అమలు చేయాలి

- జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కె.శశాంక



2

## మంత్రి పీఏ భార్య పేరున జర్నలిస్టుల కోటాలో

# డబుల్ ఇండ్లు

### ఒకే సామాజిక వర్గానికి చెందిన 25మంది జర్నలిస్టులకు ఇండ్లు కేటాయించడం సమంజసమేనా?

- తొర్రూర్‌కు చెందిన అర్హులైన ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ జర్నలిస్టులకు మొండిచేయి చూపిన ఎర్రబెల్లి
- ఓ రాజకీయ నాయకుని అడుగులకు మడుగులొత్తే జర్నలిస్టులకే 'డబుల్' ఇండ్లు
- జర్నలిస్టుల భార్యలకు ప్రభుత్వ ఉద్యోగాలు ఉన్నప్పటికీ బిలో పావర్టీ కింద ఇల్లులెలా ఇస్తారు?
- ముస్లిం జర్నలిస్టు ఫోరం నాయకులు మహ్మద్ అమీర్

2



# గ్రామాల్లో బీఆర్ఎస్‌కి అడుగడుగునా బ్రహ్మరథం

(మొదటిపేజీ తరువాయి..)

రైతుబంధు ఎకరానికి రూ.16వేలు, పేద మహిళలకు నెలకు రూ.3వేలు, రూ.400 లకే వంట గ్యాస్ సిలిండర్, జర్నలిస్టులకు వైద్య బీమా, కేసీఆర్ బీమా-ప్రతి ఇంటికి ధీమా ద్వారా ఐదు లక్షలు, కేసీఆర్ ఆరోగ్య రక్ష ద్వారా రూ.15 లక్షలు, రేషన్ షాప్ ద్వారా సన్నబియ్యం,

ఆసరా పెన్షన్లు రూ.5016కి పెంపు, అనాథలైన పిల్లల కోసం ప్రత్యేక పాలసీ, అసైన్డ్ భూములపై ఆంక్షలు ఎత్తివేతకు చర్యలు, ఉద్యోగుల పెన్షన్ స్కీం పై కమిటీ, స్వశక్తి మహిళా గ్రూపులకు నూతన భవనాలు, అగ్రవర్ణ పేదలకు గురుకులాలు, మైనారిటీ సంక్షేమాన్ని మరింత పెంపు వంటి తదితర పథకాలతో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సంతోషకరమైన అభివృద్ధి, సంక్షేమ పాలన అందిస్తామని భీమా కల్పించారు. మోసపూరితమైన మాటలు చెప్పే కాంగ్రెస్ పార్టీని నమ్మి మోసపోతారో, అభివృద్ధి పథంలో తీసుకు వెళ్తున్న టిఆర్ఎస్ పార్టీని ఓటేసి గెలిపిస్తారో మీరే ఆలోచించండి అంటూ ఎమ్మెల్యే ప్రసంగంలో మాట్లాడారు. మీ ఆశీర్వాదాలు ఎల్లప్పుడు ఉంటే అచ్చంపేట నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి పరిచే బాధ్యత నా పైన ఉంచండన్నారు. ఎన్నో సంవత్సరాలుగా అచ్చంపేట నియోజకవర్గం అన్ని రంగాల్లో వెనుకబడిపోయిందని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న 9 ఏళ్ల పాలనలో ఎంత అభివృద్ధి అయిందో మీరే చెప్పాలన్నారు. మూల్యమైన ఓటును బిఆర్ఎస్ పార్టీకి ఓటెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, పిఎసిఎస్ ఛైర్మెన్ సురేందర్ రెడ్డి, మాజి మండల అధ్యక్షుడు గణేష్ రావు, నరేందర్ రావు, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు అంకూరి అంజి, కేటీఆర్ సేవా సమితి జిల్లా అధ్యక్షుడు అంకూ సురేందర్, గ్రామ సర్పంచ్ భాస్కర్ రెడ్డి, నాయకులు వెంకట్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ బాటలోనే మేమంతా..

(మొదటిపేజీ తరువాయి..)

మహాలక్ష్మి, మహిళలకు ప్రతీ నెల రూ.2500, కేవలం రూ.500 కే వంట గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సులో మహిళలు ఉచిత ప్రయాణం. ప్రతీ ఏటా రైతులకు, కౌలు రైతులకు ఎకరానికి రూ.15,000. రూ.12,000 వ్యవసాయ కూలీలకు, వరి పంటకు రూ.500 బోనస్, ప్రతి కుటుంబానికి ప్రతీ నెల 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇల్లు లేని వారికి ఇంటి స్థలం, ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షల రూపాయలు. ఉద్యమకారులకు 250 చ.గ ఇంటి స్థలం, విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు, ప్రతీ మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్, వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, బీడీ కార్మికులు, ఒంటరి మహిళలు, కల్లుగీత కార్మికులు, నేత కార్మికులు, ఎయిడ్స్, ఫైలేరియా బాధితులకు నెలకు రూ.4,000 పింఛన్. పేదలకు రూ.10 లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ భీమా వంటి పథకాలు ప్రజల దరిచేరుతాయని ఆయన అన్నారు. బిఆర్ఎస్ పార్టీ చేపడుతున్న పథకాలకు మోసపోకండి, అభివృద్ధి పరిచే కాంగ్రెస్ పార్టీకి మీ అమూల్య మద్దతు తెలిపి ఓటు వేయండి అని వంశీకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మంత్రి పీఏ భార్య పేరున జర్నలిస్టుల కోటాలో డబుల్ ఇండ్లు

తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబర్ 18:

పట్టణ కేంద్రంలో ముస్లిం జర్నలిస్టు ఫోరం నాయకుడు మహమ్మద్ అమీర్ మాట్లాడుతూ పట్టణ కేంద్రంలోని అన్నారం రోడ్డుకు వెళ్లే మార్గంలో నూతనంగా నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన ఎస్సీ ఎస్టీ బీసీ మరియు మైనార్టీ జర్నలిస్టులకు ఇండ్లను కేటాయించకుండా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మొండి చేయి చూపించారని ఆరోపిస్తూ ఒకే సామాజిక వర్గానికి చెందిన జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూములు కేటాయించడం ఎంతవరకు సమంజసమని పేర్కొంటూ ఎలాంటి అర్హత మరియు ఏ పేపర్లో పనిచేయని మంత్రి సహాయకుడు పీఏకు జర్నలిస్టుల కోటలో డబుల్ బెడ్ రూమ్ ఇంటిని మంత్రి ఆదేశాలతో అధికారులు ఇవ్వడంలో మర్మం ఏమిటో అని ప్రశ్నిస్తూ? మంత్రి ఎర్రబెల్లి అర్హులైన జర్నలిస్టులను పక్కనపెట్టి అనర్హులైన జర్నలిస్టులకు గతంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పొందిన జర్నలిస్టులకే మళ్లీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వడం అంటే మంత్రి నైతికతకు నిదర్శనమని తెలుపుతూ అధికార పార్టీకి చెందిన ఓ నాయకుని అడుగులకు మడుగులొత్తే జర్నలిస్టులకే ఆ నాయకుడు డబుల్ బెడ్ రూములు ఇప్పించడంలో ప్రత్యేక శ్రద్ధను చూపించడం ఏమిటని? పట్టణం,మండల కేంద్రానికి చెందిన స్థానిక వర్కింగ్ జర్నలిస్టులను కాదని పక్క మండలాలైన రాయపర్తి,నెల్లికుదురు మండలాలకు చెందిన జర్నలిస్టులకు తొర్రూర్ పట్టణం కేంద్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వచ్చే విధంగా ఆ నాయకుడు చక్రం తిప్పడం ఏమాత్రం సబాబు కాదన్నారు. ఇప్పటికైనా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తొర్రూర్ పట్టణ కేంద్రానికి చెందిన అర్హులైన స్థానిక వర్కింగ్ జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ఇండ్లు ఇచ్చే విధంగా చర్యలు చూపాలని మంత్రిని కోరారు.

## ఎలక్షన్ కమిషన్ ఆదేశాలను అమలు చేయాలి

మహబూబాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబర్ 18:

జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో రానున్న అసెంబ్లీ ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా జిల్లా ఎన్నికల అధికారి కె.శశాంక ఎన్నికల ట్రైనింగ్ నోడల్ అధికారి, మాస్టర్ ట్రైనింగ్ బృందంతో అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ మాస్టర్ ట్రైనర్ల ద్వారా ఎన్నికల ప్రత్యేక అధికారులకు, సిబ్బందికి శిక్షణ కార్యక్రమంలో ఎలక్షన్ కమిషన్ వారు జారీ చేసిన ఆదేశాలను ఎన్నికల ప్రత్యేక అధికారులు, సిబ్బంది అమలు చేయాల్సిన అంశాలను ట్రైనింగ్ బృందం అవగాహన పరచాలని అందుకు సంబంధించిన మెటీరియల్ ను తయారు చేసుకొని ప్రతీ ఒక్క అంశం అందులో పొందుపరచి అధికారులకు అర్థవంతమైన విధంగా తెలియజేయాలని మాస్టర్ ట్రైనర్స్ అందుకు ప్రణాళికలు తయారు చేసుకోవాలని అన్నారు. ముందుగా శిక్షణ అధికారులు ఎలక్షన్ కమిషన్ వారు కొత్తగా చేర్చిన అంశాలకు సంబంధించిన మాన్యువల్ లో నిశితంగా చదివాలన్నారు. ఎలక్షన్ విధులలో పనిచేసే వివిధ విభాగాలకు చెందిన అధికారులకు, సిబ్బందికి అన్ని రకాల అంశాలు తెలిసేలా బృందాల వారీగా నివేదికలు తయారు చేసి ఇవ్వాలని అన్నారు. విధులలో ఉన్న అధికారులకు, ప్రత్యేక సిబ్బందికి విధులపై అవగాహన శిక్షణ అనంతరం అట్టి అంశాలపై ఏ మేరకు పట్టు సాధించారో పరిశీలించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎలక్షన్ ట్రైనింగ్ నోడల్ అధికారి సూర్యనారాయణ, మాస్టర్ ట్రైనర్స్ పాల్గొన్నారు.







## సరిహద్దు చెక్‌పోస్ట్‌లలో అధికారులు, సిబ్బంది

# అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్

**డోర్నకల్, నేటి ఫోకస్ న్యూస్-అక్టోబర్ 18:**

అసెంబ్లీ ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా జిల్లా కలెక్టర్ కె.శశాంక ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ తో కలిసి డోర్నకల్ నియోజకవర్గంలోని లింగాల, బంజరా గ్రామాల కూడలిలో, ముల్కలపల్లి గ్రామ సరిహద్దు వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ కేంద్రాలను తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులు, సిబ్బంది ఎన్నికల నియమావళిని పాటిస్తూ, ఎలక్షన్ కోడ్‌కు ఉల్లంఘనకు ఎటువంటి ఆస్కారం ఇవ్వకుండా అప్రమత్తంగా విధులు నిర్వహిస్తూ ప్రతీ వాహనాన్ని పరిశీలించాలని అన్నారు. వాహనాల రిజిష్టర్ తనిఖీ చేసి వాహనాల తనిఖీ సమాచారాన్ని రిజిష్టర్ లో నమోదు చేయాలని సీజ్ చేసిన నగదు గానీ వస్తువులకు సంబంధించిన సమాచారం తెలుసుకొని సీజ్ చేసిన వాటికి రశీదును ఇవ్వాలని, పంచనామా నిర్వహించిన నివేదికలను సరైన పద్ధతిలో పై అధికారులకు పంపాలని, సీజ్ చేసిన నగదును స్ట్రాంగ్ రూమ్‌కు తరలించాలని స్టాటిక్ సర్వేయలెన్స్ అధికారులను ఆదేశించారు. చెక్ పోస్టు వద్ద రూట్‌కు సంబంధించిన మ్యాప్ ను అందుబాటులో ఉంచుకోవాలని ప్రతీ ఒక్క వాహనము వేరే దారివైపు గుండా వెళ్ళకుండ రహదారులకు అన్ని వైపులా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, తనిఖీలను ముమ్మరంగా చేపట్టాలని అన్నారు. సి.సి కెమరాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని వీడియో వీక్షణ కోసం స్లైడ్‌లను ఏర్పాటు చేసి భద్రతా సిబ్బంది 24 గంటలు పర్యవేక్షించాలన్నారు. ప్రతీ రోజు ప్రధాన రహదారుల ప్రక్కన ఉన్న దారులలో ఫీల్డ్ సర్వేలేయన్స్ అధికారులతో తనిఖీ చేపించాలన్నారు. ప్రతీ ఒక్క వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించి అక్రమ నగదు, వస్తువులను, మద్యాన్ని అనుమతి లేని ప్రచార సామగ్రిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. డోర్నకల్ మండలంలోని ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రం అయినటువంటి ఉయ్యాలవాడ, వెన్నారం ఆదర్శ పోలింగ్ కేంద్రాలోని పోలింగ్ బూతులను పరిశీలించారు. ఓటర్ల సంఖ్యను తెలిసుకొని ఎవరయినా తప్పిపోయున ఓటర్లు ఉన్నట్లయితే వాటిని నమోదు చేసి పూర్తి చేయాలని, అన్నారు. పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాలైన కరెంట్,త్రాగునీరు, టాయిలెట్స్, ర్యాంపుల నిర్వహణ సంబంధిత పనులపై అధికారులకు పలు సూచనలు ఇస్తూ పనులు త్వరగా పూర్తిచేయాలని అన్నారు. చుట్టూ పరిసరాలను పరిశీలించి రక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీ ల్లో తొర్రూర్ డి.ఎస్.పి జి.వెంకటేశ్వరబాబు, ఆర్వో నరసింహరావు, ఎం.సి.సి.నోడల్ అధికారి నర్మద, ఎం.ఆర్.ఓ అశోక్, డి.టి వీరన్న, మునిసిపల్ కమిషనర్ మున్వర్ అలీ, స్టాటిక్ సర్వేయలెన్స్ అధికారులు పోలీసు సిబ్బంది తడితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ వినియోగఛార్జిలు ఆన్‌లైన్‌లోనే చెల్లించాలి: ఎస్ఈ నరేష్

**తొర్రూర్, నేటి ఫోకస్‌న్యూస్-అక్టోబర్ 18:**

విద్యుత్ వినియోగ చార్జీలు వినియోగదారులందరూ ఆన్‌లైన్‌లోనే బిల్లులు చెల్లించాలని సూపరింటెంట్ ఆఫ్ విద్యుత్ అధికారి నరేష్ అన్నారు. మండలంలోని గుర్తురు గ్రామంలో విద్యుత్ వినియోగ బిల్లుల చెల్లింపుల్లో భాగంగా గ్రామంలో వినియోగదారులందరికీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నాణ్యమైన విద్యుత్ ను అందించడానికి విద్యుత్ అధికారులు కృషి చేస్తున్నారు..అందుకు తగ్గట్టుగా విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు అధికారులు వచ్చి బిల్లులు అడిగే దానికంటే ముందే తమ యొక్క మొబైల్ ఫోన్లలో ఆన్లైన్ చెల్లింపులు చేసి తమ యొక్క సమయాన్ని ఆదా చేసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్, సర్పంచ్ మోత్కూరి రవీంద్ర చారి ఎంపిటిసి మెరుగు మాధవి రమేష్, డి ఈ మధుసూదన్, ఏ ఈ వంశీ, ఎస్ఏఓ సంతోష్ పాల్గొన్నారు.




## ఘనంగా బతుకమ్మ సంబరాలు

**తొర్రూర్, నేటి ఫోకస్ న్యూస్-అక్టోబర్ 18:**

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. తీరొక్క పూలతో తీర్చిదిద్దిన బతుకమ్మలను ఒక్కచోట ఉంచి విద్యార్థులు, అధ్యాపకులు ఆడి పాడి సందడి చేశారు. ఒక్కేసి పువ్వేసి చందమామ... ఒక్క జాము ఆయే సందమామ... చిత్తూ చిత్తూల బొమ్మ శివుని ముద్దుల గుమ్మ... అంటూ పాటలు పాడారు. తీరొక్క పూలతో తీర్చిదిద్దిన బతుకమ్మలతో కళాశాల ప్రాంగణం పుష్పవనంగా ఆవి ష్కృతమైంది. అనంతరం బతుకమ్మలను సమీప నీటి కొలనులో నిమజ్జనం చేశారు. మహాలయ అమావాస్య నాడు మొదలైన ఉత్సవాలు అశ్వ యుజ అష్టమితో ముగియనున్నాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రెబ్బ శ్రీనివాస్ మాట్లాడుతూ.. బతుకమ్మ ప్రకృతి పండగ అని, సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ ప్రతీక అని తెలిపారు. ప్రేమ, స్నేహం, బంధుత్వం, ఆప్యా యత, భక్తి భావనలు బతుకమ్మ పండుగలో నిబిడీకృతమై ఉంటాయని గుర్తు చేశారు. ప్ర పంచంలో పూల పండుగ జరుపుకునే ఏకైక రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు. ఈ కార్య క్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బరిగెల నారాయణ, అధ్యాపకులు రమేష్, కుమారస్వా మి, సువర్ణ, అన్నపూర్ణ, ఉప్పలయ్య, నర్సయ్య, మల్లయ్య, అనిత, శివ, చారి, రాజేష్, అలీ పాల్గొన్నారు.

## నాటు సారా తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు, బైక్ సీజ్

◆ ఎక్సైజ్ సీఐ కృష్ణ

**ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్ అక్టోబర్ 18:**

బల్మూర్ మండల పరిధిలోని నాటుసారాను అక్రమంగా తరలిస్తున్న సందర్భంలో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం రూట్ వాచ్ నిర్వహిస్తుండగా నర్సాయిపల్లి గ్రామానికి చెందిన పాండు తన ద్విచక్ర వాహనంపై 15 లీటర్ల బాటిల్స్ లో నాటుసారాను తరలిస్తూ పట్టుబడడం జరిగిందని ఎక్సైజ్ శాఖ సిఐ కృష్ణ తెలిపారు. అదేవిధంగా 37.5 లిక్కర్స్ తో పాటుపడ్డారు ఉన్నారు. నాటుసారతో పట్టుబడ్డ పాండు పై కేసు నమోదు చేసి, బైకు సీజ్ చేయడం జరిగిందని సిఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు బాలరాజ్, సతీష్ కుమార్, సిబ్బంది ఆంజనేయులు పాల్గొన్నారు.



